నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | మార్చి 14, 2024 | www.navatelangana.com

17 న "గద్దెనెక్కినంక" పుస్తకావిష్కరణ

మహబూబ్‌నగర్ : పాలమూరు జిల్లాకు చెందిన యువకవి కె.పి.లక్ష్మీనరసింహ రచించిన గద్దెనెక్కినంక పుస్తకావిష్కరణ సభను ఈ నెల 17 తేదీన ఉదయం పది గంటలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లుంబిని పాఠశాలలో నిర్వహించనున్నట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పాలమూరు సాహితి, పాలమూరు యువకవుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ఆవి ష్కర్తగా ప్రముఖ కవి వల్లభాపురం జనార్దన్, విశిష్ట అతిథులుగా ప్ర ముఖ విద్యావేత్త కె.లక్ష్మణ్ గౌడ్, ప్రముఖ కవి పరిమళ్, ఆత్మీయ అతిథిగా భూ త్పూర్ సీ.ఐ రామకృష్ణ, పుస్తక స్వీకర్త, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కెం జనార్దన్‌లు విచ్చేస్తారని, సభకు భీంపల్లి శ్రీకాంత్ అధ్యక్షత వహిస్తారని, పుస్తక సమీక్షను ప్రముఖ కవయిత్రి వితలాపురం పుష్పలత చేస్తారని తెలి పారు. సభా కార్యక్రమాన్ని ప్రముఖ యువకవులు బోల యాదయ్య, పొన్నగంటి ప్రభాకర్ సమన్వయం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు పాల్గొనాలని కోరారు.

పార్టీకి విధేయుడిగా పనిచేస్తున్న టిక్కెట్ నాదే

- బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్



మహబూబ్ నగర్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం నుంచి 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారని, పోటీ తీవ్రంగా ఉన్న నేపథ్యంలో మహబూబ్ నగర్ స్థానాన్ని ఇంకా ప్రకటించలేదని బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2014,2019 లలో పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు.. రెండు సార్లు పాలమూరు ఎంపీ సీట్‌ను త్యాగం చేశానని, ఈ నేపథ్యంలో రాబోయే జాబితాలో మహబూబ్‌నగర్ నుంచి నాకే అవకాశం వస్తుందని భావిస్తు న్నానని పేర్కొన్నారు. ఈ సారి నాకే అవకాశం వస్తుం దని సంపూ ర్ణంగా విశ్వసి స్తున్నానని, బీసీలకే విజయ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు "రెడ్డి" సామాజికవర్గానికి చెందిన నేతలను బరిలోకి దించిన నేపథ్యంలో బీసీలు ఎక్కువగా ఉన్న ఈ స్థానంలో భారతీయ జనతా పార్టీ బీసీ అభ్యర్థిగా నన్ను రంగంలోకి దించితే ఖచ్చితంగా గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్దే ధ్యేయం

- సస్యశ్యామలం కోసమే ప్రాజెక్టులు
- మా తపన నీటి కోసం.. గత పాలకులది నిధుల కోసం
- వైఎస్ కాలం నాటి ప్రాజెక్టులు తప్పా .. దశాబ్ద కాలంలో ఒక్కటి నిర్మాణం చేయలే
- 200 యూనిట్ల వినియోగదారులు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదు
- ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతాం
- పార్లమెంట్ ఎన్నికల్లో వంశీ చంద్రుడిని గెలిపించాలి
- ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి భారీ నీటిపారుదల శాఖ మంత్రి



మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం వేసే ప్రతి అడుగు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసమే. గత పాలకులు కుటుంబాల కోసం నిధుల కోసం పనిచేస్తే తాము నీళ్ల కోసం పనిచేస్తున్నాం. 200 యూనిట్లు వినియోగించుకునే విద్యుత్ వినియోగదారులు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని, ఆరు నూరైనా 6 గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క భారి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం మక్తల్ మండలం సంఘంబడ్డ గ్రామ సమీపంలో ప్రజా దీవెన సభ ఏర్పాటు చేశారు. 75,000 వేల ఎకరాలకు సాగునీరు అందించడానికి ఆటంకంగా ఉన్న బండను తొలగించేందుకు బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి వైఎస్ కాలంలో నిర్మించిన సంగంబండ ప్రాజెక్టు మధ్యలో ఉన్న బండను దశాబ్ద కాలమైన తొలగించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బండ పగిలి సాగునీరు పారితే ఈ ప్రాంత రైతుల కళ్లల్లో సంతోషం కలుగుతుందని అన్నారు. ఎంపీగా వంశీ చంద్రుడు గెలిస్తే ఢిల్లీలో వంశీ , రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఇదే ప్రాంతానికి చెందిన వారు కావడంతో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీ ఆర్ ఎస్ ఈ ప్రాంతానికి ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఫలితాలు ఇంకా ప్రజలకు చేరకపోవడం మన దౌర్భాగ్యం అన్నారు. నిరుద్యోగులకు నోటిఫికేషన్ వేయక పోవడంతో పొందలాదిమంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డ విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఉద్యోగాల నోటిఫికేషన్లతో పాటు నదులను దారి మళ్లించే ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉందని, త్వరలోనే సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ఏర్పాటు లక్ష్యం నెరవేరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 90 రోజులు కాకముందే ఆరు గ్యారెంటీ లతోపటు కృష్ణానదిని నారాయణపేట -కొడంగల్ -మక్తల్ నియోజకవర్గం మళ్లించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. నిరుపేద కుటుంబాలు ఇల్లు లేని వారు నిర్మాణాల కోసం ఒక్కో ఇంటికి ఐదు లక్షల రూపాయలు అందజేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు నిర్మించి సొంత ఇంటి కలను నిజం చేస్తామన్నారు. రైతు భరోసా విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని సాగుకు ఉపయోగపడే ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం సామాన్య, మధ్య తరగతి కుటుంబాల మహిళలకు ఎంతగా ఉపయోగపడుతుందో వారినే అడిగితే తెలుస్తుందని అన్నారు. మక్తల్ ప్రాంతానికి 11 కేవీ సబ్ స్టేషన్ ఉట్కూరు మండలం పులిమామిడి 11 కేవీ సబ్ స్టేషన్ దేవరకద్రలో డిగ్రీ కళాశాల వంటి ఇచ్చిన హామీని ప్రతిదీ అమలు చేసి తీరుతామని అన్నారు. తెలంగాణను కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి ప్రపంచ పటంలో నిలబెడతామని హామీ ఇచ్చారు. ఇక్కడ బ్యారేజీ కం బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదించి త్వరలోనే నిధులు వచ్చేలా ప్రయత్నాలు చేస్తామని



హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఇదివరకే నిర్మించబడి పూర్తికాకుండా నిలిచిపోయిన ప్రాజెక్టులను వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. వీర సైనికులుగా కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేసి ఎంపీగా చల్లా వంశీచందర్ రెడ్డిని , ఎమ్మెల్సీగా మన్నే జీవన్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి , డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి , బాలకృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, నారాయణలతో పాటు వేలాదిమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, రైతులు పాల్గొన్నారు.

ఏజెన్సీ వేధింపులపై కార్మికుల ఆందోళన

- మెడికల్ కళాశాల డైరెక్టర్ రమేష్‌కి వినతి
- సాయి సెక్యూరిటీ ఏజెన్సీ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పీ.సురేష్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

టెండర్ అగ్రిమెంట్ గైడ్లైన్స్ ప్రకారం ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికుల సంఖ్యను భర్తీ చేయకుండా మెడికల్ కళాశాల శుభ్రత ఎలా సాధ్యమని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పీ.సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ కార్మికులపై సాయి సెక్యూరిటీ ఏజెన్సీ వేధింపులు ఆపాలని, అగ్రిమెంట్ ప్రకారం కార్మికుల సంఖ్యను పెంచాలని, పెండింగ్ వేతనం చెల్లించాలని, కార్మికుల జీతాలలో,పీఎఫ్ ఈ ఎస్ఐ చెల్లింపుల్లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. అనంతరం మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రమేష్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పీ.సురేష్ మాట్లాడుతూ సాయి సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను అగ్రిమెంటు అంశాలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. సువిశాలమైన ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పరిపాలన విభాగంలో అనేక గదులు, వైద్య విద్యార్థుల తరగతి గదులు, గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్స్ సంబంధించిన భవంతులకు కేవలం పారిశుద్ధ్య కార్మికులు 22 మంది సెక్యూరిటీ సిబ్బంది 14 మంది మాత్రమే సిబ్బందిని నియమించారన్నారు. వాస్తవంగా అగ్రిమెంట్ ప్రకారం దాదాపు 55 మందికి పైగా సిబ్బందిని నియ మించాల్సి ఉన్న భర్తీ చేయడం లేదని అన్నారు. ఇప్పటికే అనేక పర్యాయాలు కళాశాల డైరెక్టర్ కి ఫిర్యాదులు చేసిన కేవలం ఏజెన్సీ వారికి నోటీసుల వరకే పరిమితం తప్ప చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. పని భారంతో కార్మికులు తీవ్రమైన అనారోగ్యాలకు గురవుతున్నారని వాపోయారు. కార్మికుల వేతనాల్లో కోతలు పీఎఫ్ , ఈఎస్ఐ చెల్లింపుల అక్రమాల దందా పై సమగ్ర విచారణ జరిపి సాయి సెక్యూరిటీ ఏజెన్సీపై చర్యలు తీసుకొని అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల కార్మికులు చిట్టెమ్మ, జంగమ్మ , సత్యమ్మ , బాలమణి , దేవమ్మ , అనుసుయా, సుజాత , నాగమ్మ , భాగ్యలక్ష్మి , సువర్ణ , మంజుల, లక్ష్మి , సంగీత , శ్రీను, సాయి ప్రకాష్ , నరసింహ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ స్థలాన్ని కాపాడాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మయ్య , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్



జడ్చర్ల : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ స్థలాన్ని కాపాడాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మయ్య , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్‌లు కోరారు. బుధవారం బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ స్థలాన్ని నిబంధనలకు వ్యతిరేకంగా ఆక్రమణదారులు ఆక్రమిస్తున్నా.. వ్యవసాయ మార్కెట్ కమిటీ చోద్యం చూస్తుందని... తెలంగాణ రైతు సంఘం ,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను మార్కెట్కు తీసుకురావాలన్న వాహనాలు నిలపటానికి మార్కెట్‌కు వెలుపల 100 అడుగుల రోడ్డు ఉండాలన్న నిబంధనను తుంగలో తొక్కేసి కేవలం ఐదు ఎకరాలకు మాత్రమే పరి మితం చేశారని, దాని చుట్టూ ప్రహరీ నిర్మించి మిగిలిన స్థలాన్ని వ్యాపారస్తులు అన్యాక్రాంతం చేయాలని ఇంటి నిర్మాణాలు, కిరాణా ఏజెన్సీలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ మార్కెట్ స్థలం ప్రభుత్వ సర్వే ప్రకారం 14 ఎకరాలు ఉండగా కేవలం ఐదు ఎకరాలకు పరిమితం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన స్థలాన్ని ప్రస్తుతానికి అట్టి స్థలం విలువ లక్షల కోట్ల రూపాయలు విలువ పలుకుతుండడంతో రైతు మార్కెట్‌ను రైతులకు అందకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. మార్కెట్ కమిటీ ,మండల తహసీల్దార్ స్థలాన్ని పూర్తిస్థాయిలో సర్వే చేయించి మార్కెట్ స్థలాన్ని భూ బకాసురుల నుంచి కాపాడాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మార్కెట్ సూపర్వైజర్ విజయ్ చందర్, తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డిలకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాజు , నాగయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈర్లపల్లి యాదయ్య రైతులు బాలరాజు, చంద్రయ్య ,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు



కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లావ్యాప్తంగా 32 పరీక్ష కేంద్రాల్లో 7670 మంది విద్యార్థులకు గాను 7150 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 520 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు ఇంటర్ నోడల్ అధికారి వెంకటరమణ తెలిపారు.

డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్‌కు సన్మానం

పెద్దకొత్తపల్లి : జిల్లా సమాచార హక్కు, పరిరక్షణ సమితి మహిళా నాయకురాలు, కవి రచయిత్రి, గాయని జోగు జ్యోతి, స్నేహ కళాబృందం సభ్యులు పర్వతాలు బుధవారం నాగర్ కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మా నుంచి పుష్ప గుచ్ఛం అందజేశారు. అదేవిధంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిగా నూతన బాధ్యతలు స్వీకరించిన నజీమ్ అలీ అప్సర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.



పగలనున్న బండ .. తీరనున్న బెంగ

- సంగంబండకు సాగునీరు
- కాంగ్రెస్ ప్రభుత్వం బండ తొలగించి సాగునీటికి మార్గం సుగమం
- 75 వేల ఎకరాలకు సాగునీరు



మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి :

లక్షల కోట్లు ఖర్చుపెట్టి సాగునీటి ప్రాజెక్టులు నిర్మించామని చెబుతున్న నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి 400 మీటర్ల విస్తీర్ణం గల ఒక బండను తొలగించలేకపోయారు. వారం రోజుల్లో తొలగించే బండను 9 ఏండ్లుగా నానబెట్టారు. పాలకుల నిర్లక్ష్యంతో 11 గ్రామాల పరిధిలో 75 వేల ఎకరాలకు సాగునీరు అందడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే బండను తొలగించి సాగునీటికి మార్గం సుగమం చేస్తున్నారు. సంగంబండ సమీప భూములకు సాగు నీరు అందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సంగంబండ రిజర్వాయర్‌లోని బండ తొలగింపునకు రంగం సిద్ధమైంది. అధికారంలోకి వచ్చిన రోజులలోనే సంగంబండ రిజర్వాయర్‌లో ఉన్న బండను తొలగించడానికి చర్యలు చేపట్టారు. అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి బండ తొలగింపునులను లాంఛనంగా ప్రారంభించారు. బండ తొలగించకపోవడంతో ఈ ప్రాంత భూములు బీళ్లుగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయింది. ఫలితంగా ఎడమ భాగంలో ఉన్నలో లెవల్ కాల్వ పనులు పూర్తికాక, 11 గ్రామాల పరిధిలో దాదాపు 75 వేల ఎకరాలకు సాగునీరు అందటం లేదు. భీమా ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన సంగంబండ రిజర్వాయర్‌ను 3.317 టీఎంసీల సామర్థ్యంతో 75 వేల ఎకరాలకు నీరందించాలనే లక్ష్యంతో చేపట్టారు. రిజర్వాయర్ హైలెవల్ కెనాల్ ద్వారా ఇప్పటి వరకు మక్తల్, నర్వ, ఆత్మకూర్ మండలాల పరిధిలో 70 చెరువులను నింపుతున్నారు. కుడి కాల్వ ద్వారా మాగనూరు మండల పరిధిలో ఎనిమిది వేల ఎకరాలకు నీరందిస్తున్నారు. కొన్ని చెరువులను నింపుతున్నారు. అయితే ఎడమలో లెవల్ కెనాల్ పనులు పూర్తికాక మక్తల్ మండలంలోని గుర్లపల్లి, దాసర్‌పల్లి, వనాయకుంట, తిర్లపూర్, చందాపూర్, మాగనూరు మండలంలోని పెగడబండ, ఓబ్లాపూర్, పర్మాన్‌దొడ్డి, వడ్వాట్ గ్రామాల పరిధిలో 75 వేల ఎకరాలకు నీరు అందడం లేదు. సంగంబండ గ్రామానికి అతి చేరువలో 400ల మీటర్ల వెడల్పు ఉన్న బండరాయిని తొలగిస్తేనే ఈ కెనాల్ ద్వారా నీరందించడం సాధ్యమవుతోంది. ఈ పనులు చేపట్టేందుకు అప్పట్లో గుత్తేదారు వెళ్లగా.. సంగంబండ గ్రామస్తులంతా అడ్డుకున్నారు. తమకు పరిహారం అందించిన తర్వాతే పనులు చేపట్టాలని చెప్పారు. ఎట్టకేలకు పరిహారం డబ్బులు పంపిణీ చేయడంతో బండ తొలగించేందుకు అన్ని అడ్డంకులు తొలగిపోయాయి. గుర్లపల్లి, వనాయకుంట, దాసర్‌పల్లి గ్రామాల సమీపంలో వంతెనల పనులు కూడా అసంపూర్తి దశలో ఉన్నాయి. సంగంబండ ప్రాజెక్టు ద్వారా ఏడేళ్ల నుంచి 30 కిలో మీటర్ల దూరంలో ఉన్న నర్వ ఆత్మకూర్ వంటి ప్రాంతాలకు నీరు వెళ్తున్నా.. బండ అడ్డుగా ఉండటంతో కూత వేటు దూరంలో ఉన్న తమకు మాత్రం అందడం లేదని సంగంబండతో పాటు పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. బండను తొలగించనుడటంతో లో లెవల్ కెనాల్ పరిధిలోని 11 గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



కాంగ్రెస్ చొరువతో మహర్దశ

సంగంబండ రిజర్వాయర్ పనులకు 1995 లో శంకుస్థాపన చేశారు. మొదట 68 వేల ఎకరాలు సాగు నీరు అందించాలని నిర్ణయించారు.290 మంది రైతుల నుండి ప్రాజెక్టు కోసం 800 ఎకరాలు సేకరించారు.776 మందికి 2003 న 63 ఎకరాలను పునరావాసానికి కేటాయించారు.546 కుటుంబాలకు ఇండ్లను ఇచ్చారు. 80 మంది కూలీలకు70 వేల చొప్పున అందించారు. ఇంకా 150 కుటుంబాలకు 12 కోట్లు చెల్లించాల్సి ఉంది. 18 సంవత్సరాలుగా గ్రామస్తులు పనులను అడ్డుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతుల ఖాతాలో 12 కోట్లను చెల్లించి శ్రీకారం చుట్టారు.

చాలా ఆనందంగా ఉంది..

సంగంబండ రిజర్వాయర్ సాగునీటికి అడ్డుగా ఉన్న బండను తొలగించడానికి చర్యలు తీసుకోవడం సంతోషంగా ఉంది. ఈ బండ తొలగించడం వల్ల 75 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. లక్షల కోట్లు ఖర్చుపెట్టి సాగునీటి ప్రాజెక్టులు నిర్మించామని చెబుతున్న నాయకులకు చిన్న బండను. నేను ఎమ్మెల్యే గా గెలవగానే రైతుల కళ్లలో ఆనందాన్ని ఇచ్చే బండను తొలగించడం సంతోషకరంగా ఉంది.

- వాకిట శ్రీహరి ఎమ్మెల్యే మక్తల్



ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయంపై హర్షం

మక్తల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం హర్షణీయమని ఆర్యవైశ్య సంఘం నాయకులు పేర్కొన్నారు.గత కొన్ని సంవత్సరములుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆర్యవైశ్య సంఘాలు ఎన్నో విధాలుగా ఎన్నోసార్లు పోరాటం చేశామని, సీఎం చొరవతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేని ఫెస్టోలో పొందుపరచడమే కాకుండా, గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చిన మేరకు.. మంత్రివర్గ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు నిర్ణయించి, ఆర్యవైశ్యుల చిరకాల కోరికను నెరవేర్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ... బుధవారం సంగబండ గ్రామానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరిలకు సంగంబండ వేదికగా ఆర్యవైశ్య సోదరులందరు పెద్ద ఎత్తున విచ్చేసి మంత్రులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మండల అధ్యక్షుడు తాళంపల్లి అనిల్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయ తంతంతంతంతంతంతకులు ఉప సర్పంచ్ కట్టా సురేష్, మక్తల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొరిశెట్టి భాస్కర్, మాగనూరు మండల ఉపసర్పంచ్ ఉదయ్ కుమార్,యువజన సంఘము అధ్యక్షులు వడ్వాట్ వెంకటేష్,కొత్త సుజిత్, బిలకంటి నరసయ్య,మనసాని కిరణ్,చిగుళ్ల పల్లి రఘు,రంగనాథ్, స్వామి, తిరుపల్, రఘు మక్తల్ మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘము, జక్లేర్ గ్రామ ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

- పాఠశాలకు కుర్చీలు బహుకరించిన విద్యార్థులు, ఎన్నారై ఆర్. మధు



కందనూలు : జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులను బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.లత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పదో తరగతి విద్యార్థులు పాఠశాల నుంచి వెళ్లిపోతున్న 195 విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారని అన్నారు.ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధిస్తూ జిల్లాల్లో మొదటి పది ర్యాంకులో పాఠశాల ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాలలో బోధించిన ఉపాధ్యాయుల పేరు ప్రఖ్యాతులను రిజల్ట్ ద్వారా చాటుతామని విద్యార్థులు అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు అభ్యసించాలని, సమాజ సేవకు తోడ్పాటు కావాలని సూచించారు. తరగతి గదిలో విద్యార్థులకు మెరుగైన వసతులు ఉండేందుకు 46 కుర్చీలను విద్యార్థులు బహుకరించగా,1984-85 లో ఈ పాఠశాలలో చదివినప్రవాస భారతీయుడు ఆర్.మధు 30 కుర్చీలను క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షులు వాస రాఘవేందర్ ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.లతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, సత్యనారాయణరెడ్డి, శోబాన్ బాబు, అరుణ దేవి, పద్మావతి, జహీర్, సుదర్శన్, రవి కుమార్, హారుణ్, సురేష్, శ్రీనివాస్ శర్మ, తిరుపతయ్య, లలిత, భారతి, భాగ్యలక్ష్మి, ఫరూఖ్, జ్యోతి, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరిక

కందనూలు : నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఏడుగురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1వ వార్డ్ కౌన్సిలర్ అప్పల ఇంద్ర, 4వ వార్డ్ కౌన్సిలర్ జాజాల జ్యోతి, 7వ వార్డ్ కౌన్సిలర్ కాకనూరి నాగమ్మ, 9వ వార్డ్ కౌన్సిలర్ కొండూరు లలిత, 10వ వార్డ్ కౌన్సిలర్ బాదం సునీత, 20వ వార్డ్ కౌన్సిలర్ పద్మమ్మ, 19వ వార్డ్ కౌన్సిలర్ బచ్చన్న యాదవ్‌లు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న 6 గ్యారంటీలకు ప్రజలు మనన పొందడంతో కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరినట్లు స్థానిక ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



ఘనంగా ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - వనపర్తి



వనపర్తి జిల్లా కేంద్రంలోని ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో సితార ఫంక్షన్ హాల్‌లో వేడుకలకు ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ పిలుపుమేరకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యేకు శాలువాకప్పి సన్మానించారు. ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి సభ్యులకు తినిపించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్‌లను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ను పరామర్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



పెబ్బేరు : పెబ్బేరు మండలం తోమాల పల్లి మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్ ఆరోగ్యం బాగో లేకపోవడంతో ఆయనను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే కాసేపు ముచ్చటించారు. అంతకుముందు పెబ్బేరు పురపాలక కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అద్వైత్ ఆస్పత్రిని ఎమ్మెల్యే సందర్శించారు. ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి నిర్వాహకులకు సూచించారు. సరోజిని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాధితుల్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, సాగర్, భాను ప్రకాశ్ రెడ్డి, దయాకర్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, గంధం రాజశేఖర్, రాములు యాదవ్, యుగంధర్ రెడ్డి, నరసింహ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి మున్సిపల్ నిధుల ఖర్చుపై తెలంగాణ లోకాయుక్తకు ఫిర్యాదు

నవతెలంగాణ-వనపర్తి



వనపర్తి మున్సిపల్ తరపున ఖర్చు చేసిన నిధులపై విచారణ కోసం లోకాయుక్తకు ఫిర్యాదు చేసినందుకు రాష్ట్ర తెలంగాణ లోకాయుక్త ముందు హాజరు కావాలని తెలంగాణ లోకయుక్త వారు నోటీస్ జారీ చేశారు. బుధవారం తెలంగాణ రాష్ట్రంలో లోకాయుక్త ముం దు విచారణ ఉంది. మున్సిపల్ కమిష నర్ సరిగ్గా నివేదిక ఇవ్వనందుకు, కమిషనర్ మున్సిపల్ తీరుపై ఫిర్యాదు దారుడు మండ్ల దేవన్న నాయుడు విచారణకు హాజరయ్యాను. వనపర్తిలోని మున్సిపాలిటీ తెలంగాణ మున్సిపల్ పాలన శాఖ అదనపు డైరెక్టర్ దాసరి జాన సంసన్ ద్వారా రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి లోకాయుక్తకు పంపిన విచారణ నివేదికలో వాస్తవాలు లేవు. తప్పుడు నివేదిక పంపారు. నివేదికలో 4వ పేరలోని 1వంశంలో వనపర్తి అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన 2021-22 10పనులు (244,74 లక్షలు), 2022-23 సంవత్సరంలో 34 పనులకు (734.00 లక్షలు), పట్టణ ప్రగతి డీఎంఎఫ్‌టీ, 14వ ఆర్థిక సం ఘం, ఎస్సీ గ్రాడ్స్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్‌కు సంబంధించిన పరిపాలన అనుమతి టెండర్లు నిర్వహించిన విధానం తేదీ ఎండీ రికార్డ్ చేసిన అధికారు ల పేర్లు డబ్బులు చెల్లించిన విధానం వివరాలు తెలుపలేదు. మున్సిపాలిటీకి స్వీపింగ్ మిషన్ కొనుగోలులో అక్రమాలు జరిగాయి. 65లక్షల 14వ ఫైనాన్స్ గ్రాడ్స్ చెల్లించినట్లు తెలిపారు. కానీ స్వీపింగ్ మిషన్ ఉపయోగించడం బందు చేశారు. కొనుగోలు చేసిన మిషన్ రిపేర్‌లో ఉన్నట్లు తెలిపారు. మున్సి పల్ ట్రాక్టర్, జేసీబీలు, వాటర్ ట్యాంకర్లు అన్ని వాహనాలు డీజిల్, పెట్రోల్ వాడినందుకు, 89,55,807 చెల్లించినట్లు తెలిపారు. కానీ అన్ని రకాల వాహనాల నెంబర్లు తేదీలు వారిగా వివరాలు తెలపలేదు. అనుమతి లేని మినీ ఫంక్షన్ హాల్స్, అనుమతి లేని ఆరు రియల్ ఎస్టేట్ వారి లే అవుట్స్ వివరాలు పేర్లు తెలపలేదు. సమాచారం అడిగితే తప్పుడు సమాచారం ఇచ్చారు. మున్సిపాలిటీ ఇవ్వాలని కోరగా అంత తప్పుడు సమాచారం ఇచ్చారు. తాను అడిగిన సమాచారం ఇవ్వకపోవడం తో తగిన న్యాయం జరగలేదు. సమాచార హక్కు చట్టం 2005కు తూట్లు పొడుస్తూ, తప్పుడు సమాచారం ఇచ్చిన వనపర్తి మున్సిపల్ కమిషనర్‌పై కోర్టుకు, రాష్ట్ర గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తానని మండ్ల దేవన్న నాయుడు అన్నాడు.

దేశం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ రావాలి

- చల్లా వంశీచంద్‌రెడ్డి, జీఎంఆర్
- పారిశ్రామిక వేత్త శరత్ రెడ్డి,158 మంది చేరిక



నవతెలంగాణ - మదనాపురం

దేశం సుభిక్షంగా ఉండాకంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని కొన్నూర్ గ్రామంలో బుధవారం నాడు ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఎంపీటీసీ శరత్ రెడ్డి ఆధ్వర్యంలో కొన్నూర్, కొన్నూర్ తాండా, ద్వారక నగరం గ్రామాల నుంచి 158 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీఎంఆర్‌తో కలిసి చల్లా వంశీచంద్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ నరేంద్ర మోడి బీజేపీ ప్రభుత్వం అల్లర్లు, మతతత్వ రాజకీయాలు చేస్తూ, ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించిందన్నారు. ప్రజలందరూ రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని వెల్లడించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమానికి ఆరు గ్యారంటీ హామీలను ఖచ్చితంగా అమలు చేస్తారన్నారు. బీఆర్‌ఎస్‌లో అవినీతి పాలన సాగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలన ద్వారా అభివృద్ధి కొనసాగుతుందన్నారు. అందుకే అందరూ కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నరన్నారు. నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చి చల్లా వంశీని పార్లమెంటుకు పంపుదామని సూచించారు. కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్, మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనద్దిన్, హనుమాన్ రావ్, గోపిస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - వనపర్తి రూరల్

14వ వార్డు కౌన్సిలర్ బ్రహ్మచారి సికింద్రాబాద్ అపోలో ఆస్పత్రిలో కిడ్నీ స్టోన్ శస్త్ర చికిత్స నిర్వహించారు. బుధవారం నాడు వనపర్తి శాసనసభ్యులు తూడి మేగా రెడ్డి ఆయనను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆయన సూచించారు. కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడి ఎలాంటి అధైర్య పడవలసిన అవసరం లేదని ఎల్లవేళలా నేను అందుబాటులో ఉంటానని వారికి ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం ఆయన నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పెద్దగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు నక్క రవికిరణ్ పరామర్శించారు.

వనపర్తి శ్రీనివాసపురానికి చెందిన విభూది పెద్ద వెంకట రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి చికిత్స పొందుతున్న బాధితుల్ని ఆయన ఎల్ఓసీ మంజూరు చేయిస్తానని ధైర్యం ఇచ్చారు.

అదేవిధంగా రేవల్లి మండల కేంద్రంలో చెందిన తప్ప రాజయ్య పేగు సంబంధిత వారితో ఆస్పత్రిలో చేరగా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన వైద్యులకు సూచించారు.

కేంద్రం తీసుకొచ్చిన సీఏఏ, ఎన్ఆర్సీను రద్దు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ
- జిల్లా క్యాదర్శి జబ్బార్ డిమాండ్

నవతెలంగాణ - ఆత్మకూరు



అమరచింత మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో బుధవారం నాడు నిర్వహించిన సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ప్రసంగిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఉద్దేశంతో ఎటువంటి చర్చ లేకుండా ఆగమేఘాల మీద తీసుకొచ్చిన సీఏఏ, ఎన్ఆర్సీని రద్దు చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నదన్నారు. దేశంలో క్రిస్టియన్ మైనార్టీల మీద బీజేపీకి ఉన్న వ్యతిరేకతలో సీఏఏ, ఎన్ఆర్సీ ద్వారా అనగదొక్కాలని కుట్రకు బీజేపీ తెరలేపిందన్నారు. దీంతో దేశంలో విద్వేశాలను రెచ్చగొట్టే సాంప్రదాయానికి బీజేపీ శ్రీకారం చుట్టిందని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో సరిహద్దులో రైతులు కనీస మద్దతు ధర స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే బ్రిటిష్ కాలం కంటే క్రూరమైనటువంటి నిర్బంధాలను రైతులపై ప్రయోగిస్తున్నారని విమర్శించారు. రైతులపై డ్రోన్ కెమెరాల ద్వారా బాష్ప వాయువులను ప్రయోగిస్తూ రైతులను దేశద్రోహులుగా చూపించే కుట్ర జరుగుతున్నదని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను మెచ్చుకున్న బీజేపీ స్వామినాథన్‌కు ఆయన ఇచ్చిన సలహాలను మాత్రం పాటించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్లను బీజేపీ సేకరించి ఆ యొక్క దాటాను సుప్రీంకోర్టుకు అందజేయడంలో విఫలమైన ఎస్‌బీఐ చైర్మన్ వెంటనే తొలగించాలని ఎలక్టోలల్ బాండ్లపై సీబీఐ విచారణ జిల్లా కోర్టు సూచించిన విధంగా ఆ బాండ్లను వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. దేశంలో అధికారంలోకొస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న బీజేపీ హామీ నీటి మూటగానే మారిందని ఎద్దేవ చేశారు. విదేశీ బ్యాంకులో ములుగుతున్న నల్లధనాన్ని వెలికితీసి దేశ ప్రజల ప్రతి అకౌంటులో రూ.15లక్షల నగదు జమ చేస్తామన్న బీజేపీ ఎలక్టోరల్ బాండ్ల ద్వారా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెట్టింపు చేసే హామీని నిలబెట్టుకోవాలని. ప్రతి మహిళా అకౌంట్లో వేస్తానన్న 2500 నగదును వెంటనే జమ చేయాలని సూచించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పేరుతో 200యూనిట్ల ఉచిత కరెంటును అమలుకు ఆటంకంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరికీ జీరో బిల్లులు ఇచ్చే విధంగా ఎన్నికల కమిషనర్‌కు ముఖ్యమంత్రి లేఖ రాసి పక్క అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్.గోపి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి, మేకల ఆంజనేయులు, లక్ష్మి, మహమూద్ పాల్గొన్నారు.

స్వయం సహాయక బృందాలకు ఏకరూప దుస్తుల బాధ్యత



నవతెలంగాణ- వనపర్తి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులను స్వయం సహాయక బృందాల ద్వారా కుట్టించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో స్వయం సహాయక బృందాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై డీఆర్డీవో, విద్యా, సంక్షేమ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టించి ఇవ్వడం జరుగుతుందని, ఈసారి జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు ఇవ్వడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి సకాలంలో ఏకరూప దుస్తులను అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఏకరూప దుస్తుల కుట్టుట కోసం మార్చి 15వ తేదీలోగా స్వయం సహాయక బృందాలను (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్) గుర్తించాలని డీఆర్డీవోకు సూచించారు. మార్చి 31వ తేదీ లోపు విద్యార్థుల నుంచి కొలతలు తీసుకొని కుట్టడానికి పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. దుస్తుల కోసం వచ్చే బట్టను ముందుగా కట్టింగ్ కేంద్రాలను పంపించి అక్కడి నుంచి వాటిని కుట్టేందుకు మండలాల వారీగా స్వయం సహాయక బృందాలకు పంపించే ఏర్పాట్లు చేసేలా ఎంఈవోలకు బాధ్యతలు అప్పగించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో ఉమాదేవి, బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీడీడబ్ల్యూవో నుషిత, విద్యాశాఖ అధికారులు యుగంధర్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీధర్ పాల్గొన్నారు.



మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి

పెబ్బేరు : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు మండలం తోమాల పల్లి నుంచి కొత్తకోట వెళ్తుండగా బుధవారం జాతీయ రహదారి 44 రాయిని పేట స్టేజి వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న దృశ్యాన్ని చూసి వెంటనే తన కాన్వాయిని ఆపి సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులను పరామర్శించి మానవత్వం చాటుకున్నారు. ఈ ప్రమాదంలో కొత్తకోట మండలం అప్పరాలకు చెందిన నరసింహ(45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా, రమేష్ అనే యువకుడికి కాలు విరిగింది. బాధితున్ని వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారని బంధువులు చెప్పడంతో స్పందించిన ఆయన ఆస్పత్రి వర్గాలకు సమాచారం అందించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ప్రమాదానికి జరిగిన కారణాలను ఆయన తెలుసుకోగా అప్పరాలకు చెందిన నరసింహ కుటుంబంతో సహా వనపర్తి మండలం నాగవరంలో బంధువుల పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా రాయినిపేట బస్ స్టాప్ వద్దకు రాగానే తాను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి బస్ షెల్టర్‌ను ఢీకొనడంతో నరసింహ అక్కడికక్కడే మృతి చెందాడని బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి

నవ తెలంగాణ - వనపర్తి



ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలోని నాగవరం ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహం ఆవరణ పరిసర ప్రాంతాలు వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఇబ్బందికి తెలిపారు. విద్యార్థులకు వండిన అల్పాహారం పరిశీలించి స్వయంగా విద్యార్థులకు వడ్డించారు. విద్యార్థులతో పాటే ఆయన కూడా అక్కడే అల్పాహారాన్ని తీసుకున్నారు. విద్యార్థులకు మెనూపకారంగా నాణ్యమైన వేడి వేడి భోజనం అందించాలని, వచ్చే సోమవారం నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నందున పదవ విద్యార్థులకు ప్రత్యేకంగా స్నాక్స్ అందజేయాలని వసతి గృహ సంక్షేమ అధికారికి ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ వచ్చే సోమవారం నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని విద్యార్థులు అన్ని విషయాలు పక్కన పెట్టి ఏకాగ్రతతో చదువుపై శ్రద్ధ పెడితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. పరీక్షలు అనగానే విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని పరీక్షలు రాసే విధానంపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులను సబ్జెక్టుల వారిగా ప్రశ్నలు వేసి పాఠ్యాంశంలో సామర్థ్యాలను పరీక్షించారు. పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వసతి గృహ సంక్షేమ అధికారిని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున ప్రతి విద్యార్థి ప్రత్యేక తరగతులకు హాజరయ్యేలా చూడాలని వసతి గృహ సంక్షేమ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి పి.రమేష్ గౌడ్, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పెండింగ్ డబ్బులు ఇవ్వాలి

- జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు



మదనాపురం : మండలంలోని అజ్జకోలు గ్రామ ఉపాధి కూలీలకు ఇవ్వాల్సిన పెండింగ్ డబ్బులను వెంటనే ఇవ్వాలని వ్యకాస జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. బుధవారం గ్రామ కూలీలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలు తెలుసుకొన్నారు. అజ్జకోలు ఉపాధి కూలీలకు గత సంవత్సరంలోని పెండింగ్ కూలీ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రతి జాబ్ కార్డుకు 200రోజుల కూలీ ఇవ్వాలని, రూ.272 నుంచి రూ.600లకు కూలీ పెంచాలన్నారు. పని ప్రదేశంలో కనీసవ సతులు కల్పించాలన్నారు. 7వారాలు పనిచేసినా ఇప్పటికి కూలీ డబ్బులు అజ్జకోలు గ్రామ ఉపాధి కూలీలకు రాలేదని వాపోయారు. పెండింగ్ కూలీ డబ్బులు ఇవ్వకుంటే మండల కేంద్రం వరకు ఆందోళనకు సిద్ధం కావలసివస్తుందని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో పార్వతి, శిల్ప, వినోద్, పద్మ, పారిజాత, కురుమూర్తి, మన్నెం, గడ్డం వెంకటేష్, మహేశ్వరి, రామ చంద్రమ్మ, అలివేలు, రాములమ్మ, సంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐదు నెలల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్

నవతెలంగాణ- మదనాపురం



గ్రామపంచాయతీ కార్మికులకు సంబంధించిన ఐదు నెలల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. బుధవారం మదనపురం మండలం తిరుమలయ్యపల్లెలో గ్రామపంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతి నెల 5వ తేదీన వేతనాలు విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు, ఇతర ఉద్యోగస్తులకు ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లిస్తామని గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అట్టడుగు వర్గాలైన గ్రామపంచాయతీ కార్మికులకు నెలల తరబడి బకాయిలో ఉన్న వేతనాల గురించి పల్లెత్తు మాట కూడా మాట్లాడటం లేదని ఆయన వాపోయారు. గత ప్రభుత్వం కార్మికులకు నెల నెల వేతనాలు చెల్లించడంలో నిర్లక్ష్యం చేసిందని, అదేవిధంగా కేటగిరీలను రద్దుచేసి కార్మికులకు జీవో నెంబర్ 51ని విడుదల చేసిందన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి కనీస వేతనం నెలకి రూ.26వేలు ఇవ్వాలని వెల్లడించారు. గ్రామపంచాయతీ కార్మికులు మధు, శాంతన్న, రాములు, రమేష్, ప్రియదర్శనం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
నాగర్‌కర్నూల్
గురువారం | మార్చి 14, 2024 | www.navatelangana.com



ఎమ్మెల్యేను సన్మానించిన ఆర్టీసీ ఉద్యోగులు

నవ తెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా టీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం 21శాతం ఫిట్మెంట్ ప్రకటించడం, ఆర్‌పీఎస్ 2013 బాండ్ డబ్బులు చెల్లించడం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కె.రాజేష్ రెడ్డిని బుధవారం నాగర్‌కర్నూల్ డిపో తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు కలిసి సన్మానించారు. మిగతా సమస్యలపై ఎమ్మెల్యేకి వివరించారు. ఉద్యోగుల ఇతర సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి డీఎస్.చారి, డిపో నుండి కే.శ్రీనివాసులు, మెకానిక్ కె.భాస్కర్, డ్రైవర్స్ పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ చారిత్రాత్మకం

నవతెలంగాణ - ఉప్పునుంతల



తెలంగాణలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల రెడ్డి జాగృతి నాయకులు నాగిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న క్యాబినెట్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ యావత్ తెలంగాణ రెడ్డి కుటుంబాలకు సంతోషకరమైన విషయమన్నారు. గత ప్రభుత్వం 2018 మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ పెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేషన్‌ను విస్మరించిందని రెడ్లకు తీరని అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వందరోజు ల్లోపే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. పేద రెడ్లు ప్రభుత్వానికి రుణపడి ఉంటారని తెలిపారు.

బీటి రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ



నవతెలంగాణ- వంగూరు

మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన సాయి గుట్ట తండా వరకు కిలోమీటర్ బీటీ రోడ్ వేస్తున్నామని బుధవారం రోడ్డు పనులకు భూమిపూజ చేసినట్లు మాజీ సర్పంచ్ కడారి మల్లయ్య యాదవ్ తెలిపారు. భూమిపూజకు మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐడీటీఏ, దాని కింద సాంక్షన్ అయిన కిలోమీటర్ బీటీ రోడ్డు కోటి రూపాయల వ్యయంతో రోడ్డు వేస్తామన్నారు. ఈ రోడ్డు వేయడంతో గిరిజనులైన లంబాడి తండాకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం ఏర్పడి 3నెలల కాలంలోనే మండలంలో 50 నుండి 60కోట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మకుండా కాంగ్రెస్‌కు సహకరిస్తే మరిన్ని అభివృద్ధి పథకాలు మన ముందు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, పర్వతాలు, వెంకట్, గిరిజన పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మాల కులాల కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం



కల్వకుర్తి టౌన్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాల కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కౌన్సిలర్ గోరేటి శ్రీనివాసులు ఒక ప్రకటంలో తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటు వల్ల మాల కులంలో ఉన్న అనేకమందికి లబ్ధి చేకూరుతుందన్నారు. గతంలో పాలన సాగించిన ప్రభుత్వా లు మాలకులసులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని, రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత అన్ని కులాలకు సముచిత న్యాయం చేస్తున్నారనిన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం

బల్మూరు : మండల కేంద్రం బల్మూరు-అచ్చంపేట ప్రధాన రహదారి వీరంరాజుపల్లి స్టేజి సమీపాన గుర్తు తెలియని మహిళ మృతదేహం కనిపించింది. ఇందుకు సంబంధించి బల్మూరు ఎస్సై బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం వీరం రామాజీ పల్లి స్టేజి సమీపాన వ్యవసాయ పొలంలో చెట్ల పొదల మధ్య కుళ్ళిన వాసన వస్తున్నట్లు గమనించిన కొందరు రైతులు పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఈ విషయమై అక్కడికి వెళ్లి చూడగా దాదాపు 40ఏళ్ల వయసు గల మహిళ మృతదేహం గుర్తుపట్టలేనంతగా కుళ్లిపోయి ఉన్నదని తెలిపారు. గుర్తుతెలియని దుండగులు మహిళను చంపేసి ఉంటారని లేదా మరేదైనా కారణాలు ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈ సంఘటన జరిగి సుమారుగా వారం పది రోజులు కావచ్చని అందుకే శవం బాగా కుళ్లిపోయిందని తెలిపారు. మృతురాలి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతురాలని గుర్తించినట్లుగా గాని లేదా ఎవరికైనా అనుమానం ఉన్నప్పటికీ పోలీస్ స్టేషన్‌లో వివరాలు తెలుసుకునేందుకు రావచ్చని ఆయన సూచించారు.

యాదవ కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం



ఉప్పునుంతల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదవ కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు కుందేళ్ల శంకర్ యాదవ్, ఉపాధ్యక్షుడు బోడ శేఖర్ యాదవ్, ఉప్పునుంతల మండల అధ్యక్షుడు దుడ్డు శ్రీను యాదవ్, బాల్మూర్ మండల అధ్యక్షుడు వావిల్లా విష్ణువర్ధన్ యాదవ్‌ల అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇడమోని మల్లేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జాతీయ అధ్యక్షులు యాదవ యుద్ధనౌక మేకల రాములు యాదవ్ గత 15ఏళ్ల సుదీర్ఘ పోరాటంతోనే రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సుదీర్ఘ పోరాటం చేయడం వలనే తెలంగాణ రాష్ట్రంలో యాదవ కురుమ కార్పొరేషన్ ప్రకటన తెలంగాణ రాష్ట్రంలో సాధ్యమైందన్నారు. గతంలో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేకల రాములు యా దవ్ ఆధ్వర్యంలోనే కార్పొరేషన్ ఏర్పాటు సాధ్యమైందని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆయన ద్వారానే కార్పొరేషన్ సాధ్యమైందన్నారు. కార్పొరేషన్ ప్రకటనలకు మాత్రమే కాకుండా రాష్ట్ర బడ్జెట్లో పదివేల కోట్లు నిధులు కేటాయించి యాదవ జాతి అభివృద్ధికి పూర్తి తోడ్పాటు అందించాలని వారు కోరారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా యాదవ జాతి ముద్దుబిడ్డలు తెలంగాణ రాష్ట్రం ముఖ్య మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బల్మూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ జబ్బు లక్ష్మణ్ యాదవ్, తెలకపల్లి మండల ఇంచార్జి జల్లెల్ల శ్రీనివాస్ యాదవ్, గునేమోని ఎల్లయ్య యాదవ్, ఆకమోని సైదులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

16న హ్యాండీక్రాఫ్ట్స్ మోడల్స్ ఎగ్జిబిషన్



నవ తెలంగాణ కందనూలు

జాతీయ హరిత దళాలు (ఎన్‌జీసీ), జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవుట్ ఫ్రమ్ వేస్టేజ్ ఎగ్జిబిషన్ ప్రోగ్రామ్‌ను ఈనెల 16న లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ నాగర్‌కర్నూల్ నందు నిర్వహిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రోగ్రాం పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రకృతిని కాపాడుకోవడం కొరకు వ్యర్థాలుగా మనం పారవేసే వస్తువుల నుంచి హ్యాండీక్రాఫ్ట్స్ మోడల్స్‌ను తయారుచేసి వాటితో ఎగ్జిబిషన్ను నిర్వహించి విద్యార్థుల లోపల అవగాహన కల్పించడం అనేది ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇందులో విద్యార్థులు తమ యొక్క సృజనాత్మకతతో విభిన్న వస్తువులను తయారు చేసి ప్రదర్శించనున్నారు. మొదటి మూడు స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు పారితోషికం మరియు ప్రశంసా పత్రాలు అందజేయ బడతాయి. ప్రతి ప్రదర్శనకు ఇద్దరు విద్యార్థులు ఒక ఉపాధ్యాయుడు హాజరుకావలెను. కార్యక్రమం ఉదయం 10గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రదర్శనలు తయారీకి సైన్సు ఉపాధ్యాయులు సహకరించాలని డీఈఓ కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి(9989921105)ని సంప్రదించాలని ఆయన తెలిపారు.

జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

నవతెలంగాణ- తెలకపల్లి

జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జన విజ్ఞాన వేదిక నిర్వహించిన చెకుముఖి టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన ఆలేరు ఉన్నత పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉందని, ఇందులో మహిళా అక్షరాస్యత



ఇంకా తక్కువగా ఉందని అక్షరాస్యత పెంచాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. విద్యార్థులు నిరక్షరాశులను తమ తల్లిదండ్రులకు అక్షర జ్ఞానాన్ని అందించాలని తద్వారా నిరక్షరాస్యత నిర్మూలించవచ్చని ఆయన పిలుపునిచ్చారు.

ఇదే క్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వరరావు, బి.యస్.రెడ్డి, జెవివి ఉపాధ్యక్షులు జితేందర్, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణయ్య, డీఎస్ఓ కృష్ణారెడ్డి, ఏఎంఓ షర్పుద్దీన్, ఎంఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మల్లికార్జున్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు బాలకృష్ణ రావు, లావణ్య, వెంకటేశ్వర్లు, దేవరాజు, విద్యావతి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

నవతెలంగాణ -కల్వకుర్తి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం మొదట బుధవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు మాట్లాడుతూ నవంబర్ 2023 నుంచి మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం, అల్పాహార బిల్లులు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి విద్యార్థులకు వంట చేసి పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీసం



రూ.10వేలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు.

విద్యార్థులకు అందించే గుడ్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఆర్డిఓ కార్యాలయ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు అనురాధ, జహీధా, నిరంజన్ బి, చంద్రకళ, నిర్మల, రేణుక, మల్లేశ్వరి పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్లో మోడ్రన్ ధోబీ ఘాట్‌ను నిర్మించాలి

- తెలంగాణ రజక రిజర్వేషన్ సంఘం జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్

నవతెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్‌లో మోడ్రన్ ధోబీ ఘాట్‌ను నిర్మించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సంఘం జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. జిల్లా కేంద్రంలోని హన్మన్ మందిరంలో బుధవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాగర్‌కర్నూలు జిల్లా అధ్యక్షులు గోవిందు బాలస్వామి,



అధ్యక్షులు కొ్ట్ర మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోడ్రన్ ధోబీ ఘాట్లు రాష్ట్ర వ్యాప్తంగా 141 మున్సిపాలిటీలలో ఒక్కొక్క ధోబీ ఘాట్‌కు రూ.2కోట్ల చొప్పున నిధులు కేటాయించిందన్నారు. దానిలో భాగంగానే నాగర్‌కర్నూలు మున్సిపాలిటీకి కూడా రూ.2కోట్లు నిధులు కేటాయించినప్పటికి నేటికీ నిర్మాణ పనులు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం స్పందించి పనులు ప్రారంభించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన, ఉపాధి అవకాశాలు లేక వలసలు వెళ్తున్న జిల్లా నాగర్‌కర్నూలు రజక కులస్తులు వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వృత్తిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించే దానిలో భాగంగా ప్రభుత్వం మోడ్రన్ ధోబీఘాట్‌లను తక్షణమే నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి బాలకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాజుల ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి గున్న సురేష్, మండల ప్రధాన కార్యదర్శి కానుగుల మల్లేష్, పట్టణ అధ్యక్షులు కుర్ర శివశంకర్, పట్టణ కార్యదర్శి కొ్ట్ర దినేష్, పాలకొండ నర్సిములు, గున్న ముత్యాలు, ఆవంచ శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రానికి చెందిన యువ న్యాయవాది మారేడు ఈశ్వర్ బుధవారం శాసన మండలి సభ్యురాలు కవితకు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి బుక్కేను అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

మలిదశ తెలంగాణ ఉద్యమంలో తాను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిగా ఉన్నప్పుడు తెలంగాణ విముక్తి కోసం పలు ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలుకు వెళ్లి చివరకు తెలంగాణ వచ్చేవరకు పోరాటం చేశానని తనకు తెలంగాణ ఉద్యమకారునిగా పేరు ఉందని, తాను నాగర్‌కర్నూల్ జిల్లాలోని పెద్దకొత్తపల్లి మండలంలో జన్మించాలని, అక్కడి వారితో నాకు సత్తు సంబంధాలు ఉన్నాయని, తనకు నాగర్ కర్నూల్ ఎంపీ సీటు ఇప్పిస్తే గెలిచి మీకు కానుకగా ఇస్తాననీ శాసన మండలి సభ్యురాలు కవితకు తెలిపినట్లు ఆయన తెలిపారు. సానుకూలంగా స్పందించి కేసీఆర్‌తో మాట్లాడి ఎంపీ సీట్లు ఇప్పించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.



వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్



వేసవి కాలం ప్రారంభం అయినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మాధవరెడ్డి సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో రాత్రి వేళలో ఆరుబయట నిద్రించే సమయంలో బంగారు ఆభరణాలు వంటిపైన ఉండాలని ఆయన తెలిపారు. గ్రామాలతో పాటు పట్టణ ప్రాంత ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్లే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలు గాని, నగదు గాని ఎట్టి పరిస్థితుల్లో ఉంచరాదని కోరారు. ఒకవేళ ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరు ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాక్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా గుర్తుతెలేని వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

16న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి..

ఈనెల 16న కోర్టు ఆవరణలో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మాధవరెడ్డి కోరారు. అన్ని రకాల కేసులు ఉన్నవారు రాజీ పడేందుకు మంచి అవకాశమని తెలిపారు. కేసులు ఉన్నవారు ముందుగానే పోలీసులను సంప్రదించి వివరాలు అందజేయాలని కోరారు. రాజీమార్గం రాజమార్గమని చిన్న చిన్న విషయాలకు గొడవపడి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవద్దని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

సహకారాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎస్సై



నవతెలంగాణ-తెలకపల్లి

ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు సిగ్మా మైక్రో సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ సీఎల్ఆర్ విద్యా సంస్థ సభ్యులు చీమర్ల దామోదర్ రెడ్డి అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని ఎస్సై బి.నరేష్, కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8, 9, 10వ తరగతి మెరిట్ విద్యార్థులకు మండల పరిధిలోని సీఎల్ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డితో కలిసి విద్యార్థులకు రెండు నెలలకు సంబంధించిన నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ మెరిట్ పారితోషకాన్ని దాత సి.దామోదర్ రెడ్డి గత 7ఏళ్లగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద కుటుంబాలకు చెందిన మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించడం గొప్ప విషయమన్నారు.

విద్య సహాయ దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఎదిగి నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



నూతన డైరీ ఆవిష్కరణ

కందనూలు : జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్, దళిత జర్నలిస్టుల ఫోరం 2024 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పది అని నిరంతరం పనిచేస్తూ వార్తలను సేకరిస్తూ ప్రజల ముందుకు తీసుకురావడం జరుగుతుం దన్నారు. జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయాలి అప్పుడే ప్రజలకు న్యాయం చేకూరుతుందన్నారు. దళిత జర్నలిస్టులకు మేము అండగా ఉంటామని దళిత జర్నలిస్టుల ఫోరం డైరీనీ ఆవిష్కరించడం చాలా సంతోషకరమన్నారు. కార్యక్రమంలో జిల్లా దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు, సంఘం కురుమూర్తి, రాష్ట్ర కార్యదర్శి శేఖర్, జిల్లా దళిత జర్నలిస్టు సహాయ కార్యదర్శి పేరుమల స్వామి, కార్యవర్గ సభ్యులు, కిరణ్, నాగేంద్రం, పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



ఉప్పునుంతల : మండల పరిధిలోని పెద్దాపూర్‌లో ఎల్ఈడీ లైట్స్ ఫిట్టింగ్ అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గతంలో ప్రతి గ్రామానికి సీడీపీ ఫౌండ్ నుండి 2లక్షల నుండి 5లక్షల వరకు ప్రతి గ్రామానికి ఎల్ఈడీ లైట్స్ మంజూరు చేశారు. పల్లెలు వెలుతురుతో కాంతివంతంగా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మన అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆ మంజురు నిధులను వాడుకోవడానికి ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అందులో భాగంగా బుధవారం పెద్దాపూర్‌లో రూ.3లక్షలతో ఎల్ఈడీ లైట్స్ ఏర్పాటు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కోడ్ రావడంతో కాంట్రాక్టర్ పనులు నిలుపుదల చేశారు. అయినా ప్రతి గ్రామానికి మంజూరు చేసిన మాజీ ఎమ్మెల్యేకు మండల బీఆర్ఎస్ పార్టీ తరుపున మండల అధ్యక్షులు కొత్త రవీందర్ రావు, మాజీ సర్పంచులు, కార్యకర్త లు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు..

ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం



కందనూలు : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నూరు రోజులలోనే ముదిరాజ్ కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషమని జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకల నాగరాజు, జిల్లా గౌరవాధ్యక్షులు జంకల గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల రమేష్, జిల్లా కోశాధికారి ఎస్.సురేష్, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వెనుకబడ్డ ముదిరాజ్ సమాజాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుండే ముది రాజ్ సమాజానికి మేలు చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్తామన్నారు. ముదిరాజు కార్పొరేషన్ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన ముదిరాజుల ఆర్థిక స్థితిగతులు తెలిసిన జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారా వు, రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

కల్వకుర్తి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ కార్పొరేషన్ చేస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు జమ్ముల శ్రీకాంత్ తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల ముదిరాజ్ కులస్తులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల ముదిరాజ్ కులస్తులు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : ఎస్సీ బాలికల, బాలుర వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడి యో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన వసతి గృహాల వార్డెన్‌ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ వసతిగృహాల్లో వంట గదులు, ఫ్లోరింగ్, మరుగుదొడ్ల మరమ్మతులు చేసి డ్రైనేజీ లను ఏర్పాటు చేయాలన్నారు. వసతి గృహాలలో వసతుల కల్పనకు సంబంధించిన ఫిర్యా దులు తనకు అందుతున్నాయని చెప్పారు. వార్డెన్లు తమ విధులను సక్రమంగా నిర్వర్తిం చాలన్నారు. విద్యార్థులకు క్యాస్ట్ సర్టిఫికెట్‌ల జారీ విషయంలో జాప్యం జరగకుండా, రెండు రోజులలో పెం డింగ్‌లో ఉన్న సర్టిఫికెట్లను తహసీల్దార్ కార్యాలయం ద్వారా తీసుకోవాలన్నారు. విద్యార్థులకు అందించాల్సిన కాస్మొటిక్, ఇతర చార్జీలను వెంటనే అందించాలన్నారు.ఈ సమావేశం లో జిల్లా అధికారి కన్యాకుమారి వసతి గృహాల వార్డెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్ఐ



నారాయణపేటటౌన్ : అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ శ్రీ దేవి పేర్కొన్నారు. బుధవారం నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతం ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ దగ్గర ప్రయాణికులకు, విద్యార్థులకు షీ టీం పోలీసులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలు, కొత్త వ్యక్తులు ఏమైనా తినుబండారు ఇస్తే తీసుకోరాధని, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు ఏఎస్ఐ శ్రీ దేవి మాట్లాడారు. తమ విలువైన వస్తువులను, బ్యాగ్‌లను జాగ్రత్త చూసుకోవాలని ప్రయాణికులకు సూచించారు. బస్టాండ్ నుంచి విద్యార్థులు ఇంటికి వెళ్లే సమ యంలో అమ్మాయిలను వేధించిన, ఏమైన ఇబ్బందిలకు గురిచేసిన షీ టీమ్ పోలీసు నంబర్ 8712670398 కాల్ చేయాలని, లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు ఏఎస్ఐ శ్రీ దేవి, బాలరాజు, ప్రయాణికులు పాల్గొన్నారు.



సజావుగా పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్ : రాబోవు పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని ఎన్నికలు విజయవంతమయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పార్లమెంట్ ఎన్నికలకు నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారుల రూట్‌మ్యాప్ తయారు చేసుకోవాలన్నారు. ఎ.డీ. సర్వే నారాయణపేట, మక్తల్ నియోజకవర్గం రూట్ మ్యాప్ చేసుకోవాలని తెలిపారు. రిసెప్షన్ కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ జరుగుతుందని, మహబూబ్‌నగర్‌లో ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల పరిశీలకులు చెక్ పోస్టులను తనిఖీ చేస్తారని, ఎస్ డీ సీ, ఎంసీసీ రిపోర్టులు చూసుకోవాలని, మహబూబ్‌నగర్ వాళ్లతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. 28న ఎమ్మెల్సీ పోలింగ్ ఉంటుందని జెడ్పీ సీఈవో చూసుకోవాలన్నారు. అడిషనల్ డీఆర్డీఏ కంట్రోల్ రూమ్ చూసుకోవాలన్నారు. జిల్లా ఫిషరీస్ అధికారి పోస్టల్ బ్యాలెట్లు చూడాలన్నారు. ఆన్లైన్ యాప్ ఉంటుందని ఆర్వోస్తో కో ఆర్డినేట్ చేసుకోవాలన్నారు. కో ఆపరేటివ్ వారు ఎక్స్పెండిచర్ చూసుకోవాలని, రవాణా అధికారి వెహికల్స్ ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. మార్చి 14 నాటికి అన్ని సిద్ధంగా ఉంచాలన్నారు. కెమెరాలను బిగించాలని వాహనాలకు జీపీఎస్ పెట్టాలన్నారు. ప్రతి సెక్టార్‌కు ఒక బస్సు ఏర్పాటు చేయాలన్నారు. డీ.పీ.ఆర్.ఓ. ఎం.సీ.ఎం.సీ. చూసుకోవాలని, వ్యవసాయ శాఖ మెటీరియల్, శిక్షణ ఇవ్వాలని సిబ్బందికి ఎస్డీసీతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారి కొత్త ఎపిక్ కార్డ్స్ చూసుకోవాలన్నారు.డీపీఓ అధికారి పోలింగ్ పార్టీ వాళ్లకు భోజనం పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్, అశోక్ కుమార్, ఎస్డీసీ రాజేందర్‌గౌడ్, జెడ్పీ సీఈవో, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

25వేల ఎకరాలకు సాగునీరందిస్తాం

- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



మక్తల్ : భీమా ప్రాజెక్టులో అంతర్భాగమైన సంగం బండ రిజర్వాయర్ ద్వారా లెఫ్ట్‌లో లెవెల్ కెనాల్ ద్వారా అదనంగా మరో 25వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందిస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సంగంబండ రిజర్వాయర్ వద్ద బండ తొలగింపు పనులను ఇవాళ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ప్రారంభించారు. అనంతరం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధ్యక్షతన జరిగిన మక్తల్ ప్రజా దీవెన బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలకులు చిన్న బండను తొలగి ంచని కారణంగా 25వేల ఎకరాల రైతులు పదేళ్లపాటు తమ భూములను బీడు భూములుగా ఉంచుకున్నారన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జల యజ్ఞంలో భాగంగా సంగంబండ రిజర్వా యర్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజాపాలన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో రైతులకు అత్యంత ప్రాధాన్యమిస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యమిస్తుందన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతామని చెప్పారు.ముంపు గ్రామాల సమస్యలన్నింటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఇక్కడి ఎమ్మెల్యే రోజూ అడుగుతున్నారు. మక్తల్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలని ఎమ్మెల్యే కోరారు. వంశీచంద్రడ్డి.. కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. ఉమ్మడి పాలమూరుకు నిధులు తెచ్చేందుకు వంశీచంద్రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి అన్నారు. మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వంశీచంద్ రెడ్డి ఎంపీ అయితే పాలమూరు మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కనివిని ఎరుగని రీతిలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తామని, ఐదేళ్లలో పాలమూరు రంగారెడ్డి, భీమా, కోయల్సాగర్ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ప్రజల కోసం కాదు అని పైసల కోసమే ప్రాజెక్టులు కట్టారని ధ్వజమెత్తారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తామని, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. వంశీచంద్ రెడ్డి ఎంపి అయితే పాలమూరు మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పాలమూరు ప్రజల జీవితాల్లో వంశీచంద్ రెడ్డి వెలుగులు నింపు తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్, జెడ్పీ చైర్మన్ కె.వనజ ఆంజనేయులు గౌడ్, డీసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గవినోళ్ల బాలకృష్ణ రెడ్డి, జీ. గోపాల్ రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజు గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డంపల్లి హనుమంతు, జీ.లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యామ్‌లు నిర్మించాలని వినతి



క్రిష్ణా : భీమా, కృష్ణ నది ప్రాంతంలో రోడ్డు కం బ్యారేజ్, చెక్ డ్యామ్ లు నిర్మాణం చేయాలనీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు నది తీర ప్రాంత రైతులు బుధవారం వినతిపత్రం అందజేశారు. మక్తల్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో హాజరైన మండల రైతులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు, మండలంలో కృష్ణ , భీమా నదులు నారాయణ పేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని తంగడిగి గ్రామం శివారులోని దత్త భీమేశ్వర దేవాలయం వద్ద రాష్ట్రంలోకి అడుగు పెడుతుందని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దాదాపు 125కిలోమీటర్లు దూరం పారుతుంది, వర్షాకాలంలో జీవనధులుగా పేరుందని, ఇక్కడి భీమ, కృష్ణ, నదుల ఒడ్డున ఉన్నా వేలాది ఎకరాలు సారవంతమైన నల్ల రేగాడి భూములో ఎత్తిపోతల పథకం, ప్రైవేట్ మోటార్లు ద్వారా రైతులు ఏడాదికి రెండు పంటలు వరి సాగు చేస్తూ జీవనోపాధి పొందుతూ ఉన్నా వరి సాగు రైతులకు వానాకాలంలో వరి సాగుకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పంటలు పండే అవకాశం ఉందని, దింతో వేసవి కాలంలో పైభాగంలో ఉన్నా కర్ణాటక రాష్ట్ర యాదగిరి జిల్లా గూడూరు దగ్గర భీమా నది పై ఉన్నా రోడ్డు కం బ్యారేజ్ నుంచి దిగువకు నీరు లికేజి ద్వారా వచ్చే సాగు నీటితో వరి సాగు చేసిన రైతులు వందల ఎకరాల వరి సాగు చేస్తూ ఉన్న రైతులు, పై భాగం నుంచి దిగువకు వచ్చే నీరు పూర్తిగా నిలిపివేయడంతో సుకూరు లింగంపలి ,కుసుమూర్తి, తంగడిగి, గుడెబల్లూర్, ముడుమల్, హిందూపూర్ కృష్ణ, భీమనది ఒడ్డున ఉన్నా రైతులు తమ వరి పంటలు సాగు చేసిన భూములకు నీరు అందక ఎండిపోయిన సంఘటనలు లేకపోలేదని పేర్కొన్నారు. దీంతో నదిలో నీరు లేక ఉన్న గుంతలో చేపలు మృతి చెందిన దుర్వాసన వెదజలుతుందని, భీమా నది ఎడారిగా మారిందని, నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పడే ఇబ్బందులను పెట్టుకుని కృష్ణ భీమా నదిపై రోడ్డు కం బ్యారేజ్, లేదా చెక్ డ్యాం నిర్మాణం చేసినట్లయితే ఎండాకాలంలో చెక్ డ్యాం ఆగి ఉన్నా నీటితో ఇక్కడ ప్రాంత రైతుల పంట పొలాలు సస్యశ్యాల మై రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వీరేంద్ర పాటిల్, ప్రభాకర్ రెడ్డి, లంకే దేవేంద్రప్ప, చెట్టు ఆనంద్, శరణప్ప, హనుమంతరాయ, తదితర రైతులు పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రికి వినతి

మక్తల్ : భారత్ కమ్యూనిస్ట్ పార్టీ(మార్కిస్టు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా విద్యా పరంగా చాలా వెనక పడి ఉందని, జిల్లాలో ఇంజినీరింగ్, బీఈడీ, డీఈడీ ప్రభుత్వ కళాశాలలను మంజూరు చేసి విద్యాభివృద్ధికి సహకరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి వినతి పత్రం అందజేశారు. సంగంబండ రిజర్వాయర్ కింద ముంపు గ్రామాలకు పునరావాసం పరిహారం చెల్లించాలని, భారత్ మాల బాధితులకు మార్కెట్ రేటు ప్రకారం పరిహారం చెల్లించాలని, కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్‌పై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడీ తీసుకొని రావాలని కోరారు. నారాయణపేట మక్తల్ - కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని, చిన్న లిఫ్టులను పునరుద్ధరించాలని, అవసరమైన చెక్ డ్యాంలు నిర్మిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, గోవిందరాజ్ పాల్గొన్నారు.

వరిపైర్లను కాపాడాలని..

"సంగంబండ వాగు" పరివాహక ప్రాంతంలో భూగర్భజలాలు అడుగంటినందున ఇప్పటివరకు నడిచిన బోర్లు ప్రస్తుతం నీరు రాకపోవడంతో వేసిన వరి పంటలన్నీ ఎండిపోతున్న ఈ పరిస్థితి నెలకొందని, ఈ పరివాహక ప్రాంతంలో ఉన్న రైతులను ఆదుకొనుటకు ప్రస్తుతం "సంగంబండ రిజర్వాయర్" లో ఉన్న నీటిని వాగుకు విడుదల చేయడం ద్వారా ఈ పంటలను కాపాడుటకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఈ పరివాహక ప్రాంతంలో దాసర్‌దొడ్డి, మాగనూర్ గ్రామాల పరిధిలో దాదాపు 500వందల కుటుంబాలకు చెందిన 200వేల ఎకరాలపైగా నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు. ఈ పరివాహక ప్రాంతంలో వాగులో 3చెక్క్ డ్యాంలు నిర్మించాలని 1) దాసర్దొడ్డి శివారు 2) మాగనూర్ శివారు 3) సత్యావార్‌లో నిర్మించాలని కోరారు. ఇట్టి విషయమై నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించి వాగులో నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, గోవిందరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జీ.పీ కార్మికులకు వేతనాలివ్వాలని వినతి..

గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెల రెగులర్‌గా వేతనాలు ఇవ్వాలి,వారిని పర్మనెంట్ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, అదేవిదంగా మిషన్ భగీరథ కార్మికులను పర్మనెంట్ చేయాలని, 8 గంటల పని దినాలు అమలు చేయాలని,ప్రతిఏటా బోనస్ ఇవ్వాలని కోరారు. వేతన ఇంక్రిమెంట్లు చేయాలని పేర్కొన్నారు. కనీస వేతనం జీఓ అమలు చేయాలని కోరుతూ మక్తల్ ప్రజాదివేన సభకు వచ్చినటువంటి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్. తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయ కులు బోయిన్ పల్లి రాము, భుట్టో, నర్సింహులు గౌడ్,తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



నారాయణపేటటౌన్ : ఆర్.బీ.ఐ వారి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, నినాదం, చిత్రలేఖన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బుధవారం డీఈవో కార్యాలయంలో బహుమతులను ప్రదానం చేశారు. గెలుపొందిన విద్యార్థులు వ్యాస రచన విభాగంలో దివ్య లక్ష్మి సాంఘిక సంక్షేమ పాఠశాల ఉట్కూర్, నినాదం విభాగంలో వెంకటేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్మనూర్, చిత్రలేఖనం విభాగంలో స్పందన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్మనూర్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. జిల్లా స్థాయిలో వ్యాసరచనలో 56 మంది, నినాదం విభాగంలో 58 మంది, చిత్రలేఖనం విభాగంలో 45 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు డీఈఓ అబ్దుల్ ఘనీ తెలిపారు. ఎల్డీఎమ్ విజయ కుమార్, డీఈఓ అబ్దుల్ ఘని చేతుల మీదుగా విజేతలకు రూ. 2,000 నగదు బహుమతి ప్రశంసాపత్రం అందించారు. ఆర్బీఐ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని,విద్యార్థులకు రాబోయే విద్యాసంస్థల్లో తప్పనిసరిగా నెలకు ఒక వర్క్ షాప్ ను నిర్వహించేలా స్థానిక బ్యాంకులు ప్రోత్సహించాలని కోరారు. డిజిటల్ పేమెంట్స్ తప్పనిసరి అయిన ఈ శకంలో విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను పలువురితో పంచుకోవడం ద్వారా ఆర్థిక క్రమశిక్షణను అలవడుటలో సహా సమన్వయకర్తలుగా ఉంటారని, తప్పనిసరిగా విద్యార్థులకు ఆయాఅంశాల్లో శిక్షణ ఇవ్వాలన్నారు. బహుమతి ప్రదానోత్సవంలో విద్యాసాగర్, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ. 75.35.కోట్లు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నయ్య



నర్వ జంగంరెడ్డిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ. 75.35.కోట్ల నిధులు కేటాయించనున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నయ్య తెలిపారు. మక్తల్ నియోజకవర్గంలోని నర్వ మండలంలో నూతనంగా జంగంరెడ్డిపల్లి లో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి దీని ద్వారా మండలంలోని ఏడు గ్రామాలకు సాగు, తాగునీరందించేందుకు చర్యలు తీసుకోవాలని మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, భారీ నీటిపారుదల శాఖ మంత్రిలను బుధవారం సంగంబండలో నిర్వహించిన ప్రజా దీవెన సభలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్యతో పాటు నాయకులు కోరారు. దీంతో వారు తక్షణమే స్పందించి ఇరిగేషన్ కోసం రూ.75.35.కోట్ల నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య, సాగర్ తెలిపారు. జంగంరెడ్డిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా జంగంరెడ్డిపల్లి, పాతర్‌చేడ్, ఉందెకోడ్, గాజులయ్య తండా, బుడ్డే గానితండా, కన్మనూరు, ఎక్లాస్ పూర్, నర్వ, రాజుపల్లి, గ్రామాలకు సాగునీరు అందించేందుకు వీలు పడుతుందని వివరించారు. అదేవిధంగా చంద్రఘడ్ నాగిరెడ్డిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు సంబంధించిన మోటార్లకు రూ.2కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. దీంతోపాటు నర్వ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరుకు హామీ ఇచ్చారని తెలిపారు. కన్మనూర్ మన్నెవాగుపై గున్ముక్ల,యమునోని పల్లి దగ్గర కాజ్ వే నిర్మాణానికి రూ. 5.35. లక్షలు మంజూరుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ లిఫ్ట్ అనుమతులకు సానుకూలంగా స్పందించిన భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి నర్వ మండల ప్రజల తరఫున, మండల కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఉట్కూర్ : మండలంలోని నిడుగుర్తి గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహి ంచారు. దీంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు కలెక్టర్‌గా, డీఈవో ఎంఈఓ గా ఉపాధ్యాయులుగా మారడంతో పాఠశాల కొత్త రూపం సంతరించుకొంది. విద్యార్థులు నూతన అలంకరణలతో పాఠ్య ప్రణాళి కలతో, చిత్ర పటాలు ఉపయోగించి విద్యార్థులు ఆకట్టుకునెట్లు బోధించారు. కలెక్టర్‌గా కృష్ణార్జున, డీఈవోగా మల్లిఖార్జున్, ఎంఈఓగా ఆలోకితలు వ్యవహ రించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లా డుతూ విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తి పైన అవగాహన, ఆసక్తి కల్పించడంలో భాగంగా



పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు భవిష్యత్‌లో ఉపాధ్యాయ వృత్తి చేపట్టుటకు ఇక్కడి నుండే మార్గదర్శనం ఏర్పడుతుందని, తరగతి గదిలో ఉపాధ్యాయుల పనితీరు ఎలా ఉంటుందో అవగాహన చేసుకుంటారన్నారు. అలాగే మండలంలోని చిన్న పొర్ల గ్రామ ప్రాథమికపాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డీఈవోగా అక్షర , ఎంఈఓ గా భాను ప్రసాద్ , ప్రధాన ఉపాధ్యాయులుగా శ్రావణ్ , ఉపాధ్యాయులుగా సుమంత్ , కిషోర్ , వంశీ , సూర్య , గణేష్, దినేష్, మంజునాథ్ , గాయత్రి, అనూష, శ్రీజస్వి , ప్రియదర్శిని, అస్మితా, మహారాణి , భవ్య శ్రీ , సంధ్యలు వ్యవహరించారు. ఆయా కార్యక్ర మాల్లో ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు, చిన్నపొర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జె జగదీష్ కుమార్, ఉపాధ్యాయులు గీత, అనురాధ , పృథ్వీరాజ్ , బాలమణి , ఆనంద్ , విద్యార్థులు పాల్గొన్నారు.

కాల్వ పనులు నిలిపివేయాలని తహసీల్దార్ వినతి



క్రిష్ణా : ఇథనాల్ కంపెనికీ అవసరమైన నీటి కోసం కృష్ణ నది నుంచి పైప్ లైన్ కొరకు తవ్వుతున్న కాలువ పనులను వెంటనే నిలిపివేయాలని గుడేబల్లూర్ గ్రామ ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్ , రైతులు బుధవారం తహసీల్దార్ దయాకర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు, మండలంలోని హిందూపూర్ గ్రామ శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీకి నీటి అవసరాల కొరకు కృష్ణ నది ఒడ్డున ఉన్న ప్రభుత్వ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పక్కనుంచి పైపులైన్ కొరకు కాలువ తవ్వే పనులను వెంటనే నిలిపివేయాలని, హిందూపూర్, గుడెబల్లూర్, కున్సి గ్రామ రైతులు డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ గుడేబులూరు గ్రామ వద్ద ఉన్న స్వయంభు లక్ష్మివెంకటేశ్వర ఎత్తిపోతల పథకం పక్క నుంచి ఇథనాల్ కంపెనీ యజమాన్యం నీళ్లను తీసుకువెళ్లడం ద్వారా ఈ ఎత్తిపోతల పథకానికి వచ్చే నీరు మొత్తం కంపెనీకే వెళ్లిపోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణానది నుంచి నీటిని తీసుకోవడమే కాకుండా కంపెనీ నుంచి వచ్చిన కాలుషిత వ్యర్థాలను అదే కృష్ణానదికి వదలడానికి పైపులైన్ తవ్వారని , దీంతో ఈ ప్రాంత రైతుల భూములకు సాగునీరు వచ్చే పరిస్థితి లేదని, వచ్చిన కొద్దిపాటి నీరు కూడా కలుషితమై బీడు భూములుగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ ప్రాంత ప్రజలు కలుషిత నీటిని తాగి అనారోగ్యం పరిస్థితులు ఏర్పాటుటేకాక నది నీరు తాగిన పశు పక్షులు చనిపోయే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. వెంటనే కంపెనీ చేపట్టిన పనులను నిలిపివేయాలని మండల తహసీల్దార్ ప్రభుత్వానికి నివేదించాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ధర్నా, రాస్తారోకోలు నిర్వహించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా కేఎన్‌పీఎస్ జిల్లా కార్యదర్శి బీ కృష్ణ, అనిల్ కుమార్, శ్రీనివాస్ డీలర్, మేకల సురేష్, మహేష్ రెడ్డి, నాగప్ప, సిద్ధప్ప గౌడ, బాలు, అశోక్, సురేష్, గణేష్, ఉన్నప్ప, నర్సిములు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



ఉట్కూర్ : టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ బీ. శ్రీనివాసులు తెలిపిన వివరాలు ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. ఉట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తిప్రాస్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి గిరిరాజు ట్రాక్టర్ తిప్రాస్ పల్లి నుంచి నిడుగుర్తి గ్రామానికి ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుంటే టాస్క్ ఫోర్స్ పోలీసులు నిడుగుర్తి గ్రామ శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలి పారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నందున గిరిరాజు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలం కోటకోండ గ్రామంలో ఉన్న ఉప విద్యుత్ కేంద్రంలో గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని గ్రామీణ ఏఈ సాయినాథ్ రెడ్డి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. కోటకొండ ఉప విద్యుత్ కేంద్రంలో మరమ్మత్తు పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. కావున ఈ ఉప విద్యుత్ కేంద్రం పరిధిలోని కోటకొండ, తిర్మలాపూర్, బొమ్మన్ పాడ్, బండగొండ,గనిమోనిబండ, ఊటకుంట తాండా, అభంగాపూర్ తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

ప్రజా దీవెన సభకు తరలిన నాయకులు

ఉట్కూర్ : మక్తల్ మండలంలోని సంగంబండ ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ప్రజా దీవెన సభకు మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బయలుదేరారు. మండలంలోని చిన్నపొర్ల గ్రామం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై సంగం బండ ప్రాజెక్టు దగ్గర ఏర్పాటు చేసిన ప్రజా దీవెన సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హుస్సేన్, వెంకటేష్ (ఎస్సు), జాఫర్ , ఎడవల్లి మహబూబ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

నర్వ: నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని సంఘం బండ గ్రామంలో సోమవారం నిర్వహించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి ల ప్రజా దీవెన సభలకు మక్తల్ నియోజకవర్గంలోని నర్వ మండలం నుండి ఆయా గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.ప్రజా దీవెన సభకు తరలి వెళ్లిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, జిల్లా నాయకుల కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు శరణప్ప,ఎంపీటీసీ నీరజ్, నర్వ గ్రామ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి,ఆటో అయ్యప్ప రెడ్డి, తో పాటు ఇతర నాయకులు ఉన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

క్రిష్ణా : మండలంలోని గుడెబల్లూర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులను నారాయణపేట జిల్లా డీఆర్డీఓ రాజేశ్వరి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని గుడేబల్లూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అలాగే, ఉపాధి హామీ పనిప్రదేశంలో వేసవికాలం నేపథ్యంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయం ఆరు గంటలకే పనిలోకి వచ్చి, పదిన్నర గంటల వరకు పని చేసుకుని వెళ్ళాలని సూచించారు, అదే విధంగా గ్రామంలో ఉన్న నర్సరీ పనులను పరిశీలించారు. మొక్కలకు షేడ్ నెట్టుతో నీడను ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు, అదే గ్రామనికి చెందిన ఈధ్ధ జ్యోతి సమైక్య పథకం ద్వారా లబ్ది పొందిన 2లక్షల 90 వేల రూపాయల యూనిట్ కు సంబంధించిన యంత్రాలను వారి పనితనమును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జానయ్య, ఎంపీఓ రామన్న, ఇన్చార్జి ఏపీఎం బస్వరజ్ ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి

- మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి



నవతెలంగాణ - ఉండవల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు పనుల దగ్గర వస్తువులు కల్పించాలని మనపాడు మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి అన్నారు. బుధవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ. కూలీలకు రైతు పనులు లేనందున ఉపాధి పనులు కల్పించి పరిశీల చేయాలని మండల అభివృద్ధి అధికారి అన్నారు. మండలంలో పెద్ద సంఖ్యలో ఉపాధి పనులు కొనసాగు ఉండేవని ఈసారి ఇచ్చిన టార్గెట్ ప్రకారం కూలీల సంఖ్య పెంచి కు లి లకు ఎక్కువ సంఖ్యలో ఉపాధి కల్పించాలని వారు కోరారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న హరితహారం మొక్కలకు ప్రతిరోజు ట్యాంకర్ల ద్వారా నీళ్ల పట్టించాలని చెట్లే ఎండిపోకుండా కాపాడాల్సిన బాధ్యత గ్రామస్థాయి అధికారుల పైన ఉన్నదని వారు తెలిపారు. ఎండాకాలంలో నీటి ఎద్దడి నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని వాడుకోరారు. ఈ సందర్భంగా ఏపీ విజయశంకర్ మాట్లాడుతూ. కూలీలకు పనుల దగ్గర మాస్టారు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ నీళ్ల టెంట్లు కచ్చితంగా ఉండాలని వారు ఆదేశించారు. కులలు ఇబ్బందులు పాలు కాకుండా ఉపాధి సిబ్బంది ప్రత్యేక చొరవతో వాళ్లకు అన్ని వసతులు సౌకర్యాలు కల్పించాలని వారిలో కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సామర్థ్యాలను పెంపొందించాలి : ఎంఈఓ



నవ తెలంగాణ - వీపనగండ్ల

పాఠశాలలో వెనుకపడ్డ విద్యార్థులను గుర్తించి వారి సామర్థ్యాలను పెంపొందించాలని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ సందర్శించి, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం తరగతి గదిలో నాలుగు, ఐదు విద్యార్థుల ఇంగ్లీష్, తెలుగు సామర్థ్యాలను పరిశీలన చేశారు. వచ్చేనెల ఏప్రిల్ మాసంలో నిర్వహించే ఎస్ఏ-2, సంగ్రహన మూల్యాంకనం-2 పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. పాఠశాలలో వెనుకబడ్డ విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి సామర్థ్యాలను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాన బలేశ్వర్, సీఆర్పీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని 21వ వార్డులో మరణించిన మహిళా కుటుంబానికి మేఘన్న అభయ హస్తం సాయం అందజేశారు. వనపర్తి పట్టణంలో 21వ వార్డుకు చెందిన నందిమల్ల నారమ్మ బుధవారం చనిపోయారు. ఈ విషయాన్ని ఆ వార్డు కౌన్సిలర్ బి.వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మాజీ కౌన్సిలర్స్ కృష్ణ బాబు, టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ డి.వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, బాలస్వామి, సురేష్ అందరు కలిసి నందిమల్ల నారమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

గర్భిణీలు జాగ్రత్తలు తీసుకోవాలి

- పరీక్షలు చేసిన డాక్టర్ రతన్ కుమార్



మదనాపురం : గర్భిణి స్త్రీలు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రతన్ కుమార్ అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో బుదవారం నాడు వారికి పరీక్షలు నిర్వహించి పలు విషయాలపై అవగాహన కల్పించారు. సమయానికి పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటూ వైద్య అధికారులు సూచించిన మందులను వాడాలన్నారు.

ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు, వెయిట్, ఆరోగ్య నియమాలను చూసుకోవాలన్నారు. సందేహాలు ఉంటే అందుబాటులో ఆశా కార్యకర్తలు ఉంటారని వారిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి, ఆశా కార్యకర్తలు జిలేఖ బేగం, సలీమ, భాగ్యరాణి, శాయది, తదితరులు ఉన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు



నవ తెలంగాణ - వీపనగండ్ల

విద్యార్థుల కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వీపనగండ్ల బాలుర జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో, గోవర్ధనగిరి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు, 9 తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధనగిరి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థులు కష్టపడి చదివి 100శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు.

గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ నాయక్, శేఖర్ నాయుడు, బాలు ,మహేష్,, శ్వేత, బీచుపల్లి, కురుమయ్య, సి ఆర్ పి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య

నవతెలంగాణ - ధరూర్



గద్వాల్ నియోజకవర్గ కేటీదొడ్డి మండలం పలు వివాహాల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య పాగుంట గ్రామంలో దేవేంద్రప్ప కుమారుడి వివాహ నికి, సాకలి వెంకట్ స్వామి కుమారుడు వివాహానికి హాజరయ్యారు. నందిన్నె గ్రామంలో కే.రాముడు కుమారుడు వివాహానికి కావిడి స్వామి దేవాలయం లో హాజరయ్యారు. యార్సన్‌దొడ్డి గ్రామంలో సుధాకర్ కుమారుడు వివాహానికి హాజరయ్యారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాగుంట మాజీ సర్పంచ్ గోవిందు, నందిన్నె మిల్లు ఈరన్న, ఆంజనేయులు, రాఘవేంద్ర, యరసం దొడ్డి గోవిందు, హనుమంతు ఉన్నారు.

ఎన్నికల అధికారులకు అవగాహన ఉండాలి

- అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల వ్యయానికి సంబంధించిన విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి పూర్తి అవగాహన అవసరమని అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం గద్వాలలోని ఐడీఓసీ సమావేశపు మందిరంలో ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీవీటీ, వీఎస్‌టీ, ఎంసీఎంసీ, అకౌంటింగ్ టీంలకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా విధులు నిర్వహించే ఎన్నికల అధికారులకు శిక్షణకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే నివృతీ చేసుకోవచ్చన్నారు. జిల్లా ఎక్స్పెండిచర్



అబ్జర్వర్‌తో పాటు ఇతర అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన ప్రచార పూర్తి ఖర్చులపై దృష్టి పెట్టాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా అభ్యర్థి చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణాలు ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం వాటిని పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు. వీడియో సర్వే లైన్స్ టీమ్స్ అభ్యర్థులకు సంబంధించిన ర్యాలీలు, సభలను చిత్రీకరించి అక్కడ వేదిక, కుర్చీలు, బ్యానర్లు, తదితర వాటికి ఖర్చు వివరాలను అకౌంటింగ్ టీం అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు.

ఈ సందర్భంగా ట్రేనర్ రమేష్ తో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

16న జాతీయ లోక్ అదాలత్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈనెల 16న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని కక్షిదారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలనీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ కె.కుశ తెలిపారు. బుధవారం జిల్లా కోర్టులోని తన చాంబర్‌లో ఆయన మాట్లాడుతూ 2024లో మొదటిసారిగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో దాదాపు 6వేల కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో కూడా 6020 కేసులను పరిష్కరించడం జరిగిందని ఆయన గుర్తు చేస్తూ, అదే స్ఫూర్తితో ఈసారి కూడా కేసుల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కక్షిదారుల సౌకర్యార్థం గద్వాల జిల్లా కోర్టు ప్రాంగణంలో మూడు బెంచీలను, అలంపూర్ కోర్టు ఆవరణలో ఒక బెంచిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసు, రెవెన్యూ, బార్ అసోసియేషన్, ప్రాసిక్యూషన్, ఇన్సూరెన్స్ బ్యాంకు సమస్యలతో పాటు కంపెనీల సమస్యలు, భూ సేకరణ లాంటి సమస్యలను రాజీవ్ మార్గం ద్వారా కేసులను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈనెల 16న ఉదయం 10గంటల నుండి సాయంత్రం 7గంటల వరకు జాతీయ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కక్షిదారులు తమ కేసుల పరిష్కారం కోసం ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

లిటిల్ స్టార్స్ హైస్కూల్లో వైజ్ఞానిక సదస్సు విజయవంతం



నవతెలంగాణ - పానగల్

పానగల్ మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి గ్రామం ఉన్న లిటిల్ స్టార్ హై స్కూల్‌లో బుధవారం సైన్స్ నా ఊపిరిలి అనే అంశంపై వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజ్ఞాన దర్శని రాష్ట్ర అధ్యక్షులు టి.రమేష్ హాజరై ప్రధాన ఉపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్సును ప్రేమించాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. తరగతి గదినుండే ప్రయోగాలు ప్రారంభించాలని, రానున్న కాలంలో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను మటుమాయం చేయాలని, విజ్ఞాన వంతమైన సమాజ నిర్మాణం కోసం సైనికులుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు జితేందర్ మాట్లాడుతూ దేన్ని గుడ్డిగా నమ్మొద్దని, పరిశీలన శక్తిని పెంచుకోవాలని అన్నారు. చదువుకున్న వాళ్లు కూడా మూఢ విశ్వాసాలు పాటించడం దురదృష్టకరమని చింతించారు. ట్రస్మా జిల్లా నాయకులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సైన్స్ ప్రపంచానికి గుండెకాయ లాంటిదని అభివర్ణించారు. ఎందరో శాస్త్రవేత్తల త్యాగ ఫలితం నేడు మనం అనుభవిస్తున్న టెక్నాలజీ అని అన్నారు. ప్రతి విద్యార్థి మెదడుకు పదును పెట్టాలని పిలుపు నిచ్చారు. జానపద కళాకారుల సం ఘం జిల్లా అధ్యక్షులు డప్పు స్వామి, ప్రముఖ కళాకారుడు పాము నాగు లు, దళిత ఉద్యమ నాయకులు మీసా ల రాము ప్రముఖ గాయకులు బం డారు. కుర్మయ్య, తమ ఆటపాటలతో



విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ స్టార్ హై స్కూల్ ప్రిన్సిపల్ ఎం.శేఖర్ యాదవ్, కరస్పాండెంట్ కాకం ఆంజనేయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విజ్ఞాన దర్శని నాయకులు ప్రదర్శించిన మ్యాజిక్స్ విద్యార్థులని ఎంతగానో ఆలోచింపజేశాయి.

గృహ ప్రవేశ వేడుకకు నాయకుల హాజరు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మండల బిఆర్ఎస్ నాయకులు అనిమోని మాసన్న యాదవ్ తమ్ముడు రాఘవేంద్ర నూతన గృహ ప్రవేశ వేడుకలను బుధవారం నాడు ఘనంగా జరిపారు. దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ నేత కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ వెంబడి నాయకులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజలు చేసి వ్రతంలో పాల్గొన్నారు. వీరి వెంట మండల ప్రజాప్రతినిధులు,నాయకులు, గ్రామాల కార్యకర్తలు ఉన్నారు.

ప్రావిడెంట్ ఫండ్‌లో యజమాని వాటా జమ చేయాలి

- బీడీ కూలీ 350కి పెంచాలని డిమాండ్
- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు సామెల్

నవతెలంగాణ - మదనాపురం

ప్రావిడెంట్ ఫండ్‌లో యజమాని వాట జమ చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు సామెల్ అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో రెడ్డి, వస్తాది ఖార్కానలో బుదవారం బీడీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది బీడీ పరిశ్రమపై ఆధారపడుతున్నారన్నారు. బయట కార్మికులకి, బీడీ కార్మికులకు చాలా కూలి వ్యత్యాసం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 1000 బీడీకి కూలి 350 రూపాయలు పెంచాలని, ప్రావిడెంట్ ఫండ్‌లో యజమాని వాట జమ చేయాలని మార్చ్ 16వ తేదీన చిన్న చింతకుంటలో జరిగే డిమాండ్ నోటీస్ సభకు ప్రతి బీడీ కార్మికుడు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామెల్, గోపాలమ్మ, శ్యాంసన్, రాములు, సుల్తాన్, మాసన్న, గోవర్ధన్ రెడ్డి, రామేశ్వరమ్మ, వెంకటమ్మ, బాలమ్మ, గౌసియా,



హనుమంతు, లక్ష్మీ, భాగ్యమ్మ, గౌరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పన్నుల వసూలు



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు మరియు సిబ్బంది మున్సిపల్ పరిధిలో వివిధ షాపులను, ఇంట్లో పై ఉన్న పన్నులను వసూలు చేయడం గత వారం రోజుల నుంచి ప్రతి ఇంటింటికి షాపుకు తిరిగి పనులు వసూలు చేయడం జరుగుతున్నది. మున్సిపల్‌కు ఆదాయం సమకూరు నుంది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

దంతనూర్ లో జ్వరాలు.. కీళ్ల నొప్పులు

- రక్త నమూనాలు సేకరించిన వైద్య బృందం
- పర్యవేక్షించిన ఎంపీపీ, జిల్లా అధికారి



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామంలో జ్వరాలు, కీళ్లనొప్పుల బాధితులు ఎక్కువైనట్లు వైద్య అధికారులు తెలిపారు. బుధవారం గ్రామంలో మదనాపురం ప్రభుత్వ ఆసుపత్రి చేత హెల్త్ క్యాంపును ఏర్పాటు చేశారు.

99మందికి పరీక్షలు చేయగా అందులో 51 మంది నుండి రక్త నమూనాలను సేకరించినట్లు వైద్యాధికారిణి డాక్టర్ భవాని రెడ్డి వెల్లడించారు. వైద్య చికిత్సల అనంతరం బాధితులకు తగు సూచనలు కల్పించారు.

వైద్య శిబిరాన్ని ఎంపీపీ జన్ను పద్మావతమ్మ అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాసులు, తహాశీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీఓ చెన్నమ్మ పర్యవేక్షించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి యాదమ్మ,ఎంపీఓ పుష్ప, హెల్త్ సూపర్వైజర్ ప్రమీల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పరమేశ్వర జాతర మహోత్సవం

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలోని చెరువులో ప్రతిష్ఠించబడిన పరమేశ్వర స్వామి వారి జాతర మహోత్సవం గత మూడు రోజుల నుంచి అంగరంగ వైభవంగా జరుగుతున్నది. ఈ సందర్భంగా మూడు రోజులు జాతర మైదానంలో తేరు లాగడం అనవాయితి మూడు రోజులు ప్రతిరోజు పల్లకి సేవ మంగళ వాయిద్యాలతో నిర్వహించి, జాతర మైదానంలో నందీశ్వరుడి తో తేరులాగడం జరిగింది. చివరితేరు బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద మొత్తంలో బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి జాతర వారం రోజులు కొనసాగనున్నది. జాతర మైదానంలో ఈ సంవత్సరం పిల్లలకు వినోద కార్యక్రమాలు కలిగేందుకు రంగుల రత్నాలు మిఠాయి దుకాణాలు ఏర్పాటు చేయడం జరిగింది, పల్లకి ఊరేగింపులో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, కౌన్సిలర్లు చెన్నయ్య, రామకృష్ణ, పోషన్న, మాజీ వార్డు మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్,



విజయలక్ష్మి, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ- కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం సాయంత్రం మహబూబ్నగర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి తో పాటు, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకేసారి 16 కులాలకు సంబంధించి కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అని అన్నారు. కార్పొరేషన్ల ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోరేటి శ్రీనివాసులు, సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్లుగీత సొసైటీలను పునరుద్ధరించాలి

- గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్

నవతెలంగాణ - ఉట్కూర్

కల్లుగీత సొసైటీలను పునరుద్ధరించాలని కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏజెన్సీ ఏరియాలో కల్లుగీత వృత్తి చేసిన గీతా కార్మికుల సొసైటీలను పునరుద్ధరించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేయాలన్నారు. తరతరాల నుంచి ఏజెన్సీ గ్రామాలలో గీతావృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్న కల్లుగీత కార్మికులు తమ సొసైటీలను రద్దు చేయడంతో ఉపాధి కోల్పోయారని ప్రభుత్వం వృత్తిదారులకు ఇచ్చే సంక్షేమ పథకాలు వీరికి వర్తించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో ఈ విషయం ప్రస్తావించారని అందుకని ప్రభుత్వం వెంటనే స్పందించి రద్దు చేసిన సొసైటీలను పునరుద్దరించాలని కోరారు. అంతేకాక గ్రామాలలో బెల్టు షాపులు విపరీతంగా పెట్టడం వలన కల్లు అమ్మకాలు రోజు రోజుకి పడిపోతున్నాయని, అందుకని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా బెల్టు షాపులను పూర్తిగా తొలగించాలని, ప్రకృతి పానీయమైన కల్లును ప్రోత్సహించాలన్నారు.

ప్రతి సొసైటీకి చెట్ల పెంపకానికి 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని ఉన్న 560 జీవో అమలు చేయాలి లేదా కొనివ్వాలని తాటి, ఈత, జీలుగ, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలని విజ్ఞప్తి చేశారు.